


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్


పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12 అక్టోబర్ 2025 | 11 పేజీలు





# ఆశావహుల్లో నిరాశ!




- ఎన్నికల నిర్వహణపై కోర్టు తీర్పుతో అంచనాలు తారుమారు
- ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న పార్టీ కార్యాలయాలు

**సూర్య కోనరావుపేట**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై హైకోర్టు తాత్కాలికంగా ఆరు వారాల స్టే ప్రకటించడంతో రాజకీయ వాతావరణం కలకలం రేపింది. ఈ నిర్ణయం స్థానిక స్థాయిలో ఎన్నికల ప్రక్రియకు ఎదురుచూపులుంటూ, పోటీ చేయడానికి సిద్ధమైన అభ్యర్థుల ఆశలను ఒక్కసారిగా నిరాశలో ముంచివేసింది. ముఖ్యంగా బీసీ వర్గాలలో ఈ వాయిదా మరింత ఆందోళనను రేకెత్తించింది.

2లో

# రైతుల పక్షపాతి మోదీ

- కరీంనగర్ డెయిరీకి కేంద్రం నుండి అన్ని విధాలా సహకారం అందిస్తా
- కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్‌ను ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు యత్నిస్తున్నారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి

**సూర్య తిమ్మాపూర్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్‌లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్‌లో కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్థిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. (మిగతా 2లో)



# నేటి నుండి భీమేశ్వరాలయంలో మొక్కులు

- వేములవాడ రాజరాజేశ్వరాలయంలో దర్శనములు నిలిపివేత

**సూర్య వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టుచున్నందున భక్తుల సౌకర్యార్థం, భక్తులు మ్రొక్కు బడులు, ఆర్జిత సేవలు తీర్చుకోనుటకు, అనగా కోడె మ్రొక్కు బడి, అభిషే కములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్య కల్యాణ ము, చండీ హెూమం, మొదలగు మ్రొక్కుబడులు తీర్చుకొనుటకు తేది 11-10-2025 శనివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద అన్ని ఏర్పాట్లు చేసి దర్శనములు కూడా ప్రారంభమైనవి. తేది: 12-10-2025 ఆదివారం నుండి శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయములో దర్శనములు నిలిపి వేయడ మైనది. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయములో నిత్య కైంకర్యములు (ఏకాంత సేవలు) యథావిధిగా జరుపబడును. కావున భక్తులు గమనించి సహకరించగలరని ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు.

# పిహెచ్సిలో అందుబాటులో ఉండని డాక్టర్లు?

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యులు అందుబాటులో లేరని గ్రామస్తులు, రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ కారణాల చేత ఆరోగ్య కేంద్రానికి వచ్చిన తమకు పట్టించుకునే నాధుడే లేడని మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 12 గంటలకే తాళం వేశారని, కొత్త పల్లి గ్రామం నుండి వచ్చి దిక్కుతోచని స్థితిలో వెనదిరిగి వెళ్తున్నామని రోగులు ఆందోళనవ్యక్తం చేశారు. పేరుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని సరైన సమయంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం లేదని ఉన్నతాధికారులు స్పందించి వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

# ఆశావహుల్లో నిరాశ!

**సూర్య, కోనరావుపేట**

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో జీవో నెం. 9 ను ప్రవేశపెట్టింది. అయితే సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం, కేటాయించే రిజర్వేషన్లు 50% మించరాదని స్పష్టత ఉంది. బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం పిటిషన్లు హైకోర్టులో దాఖలు కావడం, ఎన్నికల షెడ్యూల్ రద్దు చేసే కారణంగా, ఎన్నికల నిర్వహణ ఇప్పుడు అనిశ్చిత పరిధిలోకి వెళ్లిపోయింది.కోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వానికి, పిటిషనర్లకు కౌంటర్ దాఖలు చేసుకోవడానికి రెండు, నాలుగు వారాల గడువులు ఇచ్చారు. ఈ ప్రక్రియలోనే ఎన్నికలు నెల రోజులపాటు వాయిదా పడడం ఖరారు అయింది.ఎన్నికల వాయిదా వల్ల ప్రతి పార్టీ కార్యాలయంలోనూ ఖాళీ కుర్చీలే కనిపిస్తున్నాయి. నోటిఫికేషన్ విడుదలై, ప్రచార సిద్ధతలో ఉన్న అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇప్పటికే డబ్బులు పెట్టి ప్రచారాన్ని ప్రారంభించగా, ఇప్పుడు వాయిదా వల్ల వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం వాయిదా వల్ల అదనపు సమయం పొందుతారని, వ్యూహాలను మరింత పక్కాబెట్టుకునే అవకాశమని భావిస్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల ప్రజలు సతమతమై ఉన్నారు. స్థానిక ప్రతినిధులు లేకపోవడం వల్ల గ్రామీణ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయి. రెండు సంవత్సరాలుగా సర్పంచులు, ఎంపీటీసీలు లేకుండా గ్రామ పంచాయతీలు అధికారుల ఆధీనంలో నడుస్తున్నాయి. ఫలితంగా, కొంత మంది ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయి, గ్రామీణ ఆధునికీకరణ పనులు వెనకబడుతున్నాయి. హైకోర్టు తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలు రేకెత్తించింది. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం వైఖరిని సమర్థించడంలో సమస్యలు ఎదుర్కొంటోంది. ప్రతిపక్షాలు ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ను తొందరపాటుగా ప్రకటించిందని విమర్శిస్తున్నాయి. ఈ పరిణామం రాజకీయ, సామాజికంగా ఒక కీలక మలుపుగా నిలుస్తోంది.రాబోయే ఆరు వారాల్లో హైకోర్టు విచారణ జరిపి నిర్ణయాలను తీసుకుంటుందని అంచనా. స్టే తొలగిస్తే, ఎన్నికలు తిరిగి ప్రారంభం కానున్నాయి. హైకోర్టు తీర్పు, బీసీ రిజర్వేషన్ల అంశం, కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై కీలక ప్రభావం చూపబోతుంది. స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా ఒక్క నిర్ణయం ద్వారా రాజకీయ వాతావరణాన్ని ప్రభావితం చేస్తూ, ఆశావహ అభ్యర్థుల కోసం ఎదురుచూపులను సృష్టించింది. గ్రామీణ అభివృద్ధికి కొంతకాలం వెనుకబడినప్పటికీ, స్థానిక రాజకీయాలలో కీలక పరిణామాలకు ఇది దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# రైతుల పక్షపాతి మోదీ

**సూర్య, తిమ్మాపూర్**



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని తెలిపారు.దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభపరిణామమన్నారు. ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో రూ.42 వేల కోట్ల విలువైన అనేక పథకాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ప్రధానమంత్రి ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీం ను అమలు చేయడం ఆనందంగా ఉంది. అదే విధంగా తెలంగాణలో 4 జిల్లాల్లో(గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూలు, జనగాం) నేటి నుండి అమలు.. ఏటా 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు జరుగుతుందని అన్నారు.రాజేశ్వర్‌రావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. కానీ కరీంనగర్ డెయిరీ రాజేశ్వర్ రావు అంటే అందరికీ సుపరిచితులే. కరీంనగర్ డెయిరీని కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడంవల్లే ఆయనకు ఆ పేరు వచ్చింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (కరీంనగర్ డెయిరీ) 27 ఏళ్ల చరిత్ర ఉంది. పాల వ్యాపారంలోకి వచ్చి కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ (2012లో)ను ఏర్పాటు చేసి ప్రతిరోజు 2 లక్షల లీటర్ల పాలను సేకరించడంతోపాటు 40 లక్షల లీటర్ల పెరుగును విక్రయించడం మామూలు విషయం కాదు. 600 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడంతోపాటు లక్ష మంది పాడి రైతుల నుండి పాలను కొనుగోలు చేసి వారి జీవితాలకు భరోసా ఇస్తున్న సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు ప్రభుత్వం లోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. నేను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతాను కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని, మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందించేలా చూడాలని కోరారు.

# బాకీ కార్డు పేరుతో బిఆర్ఎస్ డ్రామాలు

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు పేరుతో డ్రామాలాడుతోందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు.శనివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ బాకీ పడిందని అన్నారు. బీఆర్ఎస్ తన ఉనికిని కోల్పోతోందని గ్రహించిన కల్వకుంట్ల కుటుంబం, ఇప్పుడు 'బాకీ కార్డులు' పేరుతో డ్రామాలు ఆడుతోందని ఆయన విమర్శించారు. తన అనుచరులతో కలిసి కేటీఆర్ సిరిసిల్లలో సహజ వనరులను దోచుకుని, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.కల్వకుంట్ల కుటుంబం తమ అంతర్గత కలహాలను కప్పిపుచ్చుకోవడానికి కొత్త కుట్రలు పన్నుతోందని ఆయన అన్నారు.పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సరిగా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 20 నెలల కాంగ్రెస్ పాలనలో, దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం చెప్పే మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని మహేందర్ రెడ్డి జోస్యం చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో దోపిడీ దారులు, దగాకోరులకు స్థానం లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, రాగుల జగన్, ప్రభాకర్, లక్ష్మీనర్సయ్య, రాము, శ్రీకాంత్ వంటి పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మెడిసిన్ విద్యార్థులను అభినందించిన కేంద్ర మంత్రి

**సూర్య, తిమ్మాపూర్**

ఇటీవల విడుదల చేసిన వైద్య విద్యలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇనుకొండ స్వప్న, తుర్పాటి రాజు, కిన్నెర హరిలను కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు.శనివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా రామక్రిష్ణ కాలనీ లోని మండల అధ్యక్షుని ఇంటి వద్ద ఆగారు.పెద్దఎత్తున హాజరైన మహిళలు, కుల సంఘాల నేతలు గ్రామస్తులు కేంద్ర మంత్రితో ఫొటోలు దిగారు.పోలంపల్లి గ్రామం వివిధ పార్టీలకు చెందిన కొమ్మరాజుల హరీష్,వడ్డెర సంఘం కుల ప్రెసిడెంట్, అల్లెపు రాజయ్య, అల్లెపు రాజు, కొమరాజుల రమేష్, గొల్లెన కొమురయ్య, గొల్లెన చిన్న కొమురయ్య, గొల్లన అజయ్, ఈర్ల అనిల్, ఉప్పారపు ఐలయ్య లకు జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీ లోకి చేర్చుకున్నారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,గడ్డం అరుణ్, ఎడ్ల భూంరెడ్డి,బుర్ర శ్రీనివాస్ గౌడ్,వేల్పుల ఓదయ్య,పడాల శ్రీనివాస్ గౌడ్, దుర్గుంటి శేఖర్ రెడ్డి,కోతి రాజు,సిద్ద శ్రీనివాస్ తదితరులు కేంద్ర మంత్రి వెంట ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ**

**సూర్య, గంభీరావుపేట**



కొనుగోలు కేంద్రాలను రైతులు చదవినియోగం చేసుకోవాలని గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ సూచించారు. శనివారం గంభీరావుపేట మండల పరిధిలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో గోరంటాల కొత్తపల్లి శ్రీ గాద మల్లారెడ్డిపేట తదితర గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించవద్దని కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ రామకృష్ణ డి.ఎస్.ఓ చంద్ర ప్రకాష్ కొత్తపల్లి సింగల్ విండో చైర్మన్ భూపతి సురేందర్, ప్యాక్స్ సీఈవో రాజిరెడ్డి నాయకులు లక్ష్మణ్ తిరుపతి రామాంజనేయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని శాతవాహన హైస్కూల్ విద్యార్థులు శనివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్, ఇల్లందకుంట శ్రీరామచంద్ర స్వామి దేవాలయం, జమ్మికుంట అనాధ శరణాలయం లను సందర్శించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ సందర్శించి మార్కెట్ లో రైతులకు ఎలాంటి సేవలు లభిస్తాయో, ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయ దేవాలయ చరిత్రను వేద పండితులను అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంట కొత్తపల్లి లోని స్పందన అనాథ దివ్యాంగుల పాఠశాలను సందర్శించి వారికి 50 కిలోల బియ్యం, పండ్లు, దుస్తులు ఇవ్వడమే కాక వారికి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... క్షేత్ర పర్యటన ద్వారా పిల్లలకు విజ్ఞానం పెరుగుతుందని, సామాజిక అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండల్ రావు, రాజయ్య, సరిత, దివ్య, శిరీష, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు రాజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా శనివారం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# పథకం ప్రకారమే రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య

### - ప్రధాన సూత్రధారి రిమాండ్ - ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య, వేములవాడ:**

సిరిసిల్లకు చెందిన మాజీ కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్ హత్య నిందితుడు చిర్రం రవిని పట్టుకొని రిమాండ్ తరలించినట్లు ఎస్పీ శేషాద్రి రెడ్డి తెలిపారు. శనివారం అత్యకు సంబంధించిన వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు.చందుర్తిలో గల భూమిని ఎస్పీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిత్రం రవి సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేశాడు. కానీ పెట్రోల్ బంక్ ఇవ్వలేదు. తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు. ఈ భూమి నాదే అంటూ అమ్మకానికి ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఇట్టి విషయం తెలుసుకున్న చిరం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, అలా వంశిలతో కలిసి పథకం ప్రకారం సెప్టెంబర్ 19 రోజున పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి



రమేష్ ను, అలా వంశీ కదలకుండా గట్టిగా కాళు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఏద్దండి వెంకటేశు వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశారు. అనంతరం సిరిగిరి రమేష్ చనిపోయడని నిర్ధారించుకొని, ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడలోని నంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారు. రవి తనకు తెలిసిన వారితో సిరిగిరి రమేష్ వద్ద చాలా ప్లాట్లు మధ్యవర్తిగా ఉండి కొనిపించాడు. సిరిగిరి రమేష్ అందులో చాలా ప్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేశాడు. అట్టి ప్లాట్ల గురించి కూడా ఇద్దరి మధ్యలో గొడవలు ఉన్నాయి. దీంతో భూ వివాదాల కారణంగా హత్య చేసినట్లు స్పష్టం చేశారు. ఇట్టి కేసులో నిందితులైన ఏద్దండి వెంకటేష్, అలా వంశీలను గతంలో రిమాండ్ కు తరలించడం జరిగిందని, ప్రధాన నిందితుడిని సైతం పట్టుకొని రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. నేరస్తుని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్, సిబ్బంది తిరుపతి, సమయుద్దీన్, రాజకుమార్, పాష గోపాల్ లను రివార్డుతో అభినందించారు.

## మహిళ సంఘాల కే ధాన్యం కొనుగోలు కేంద్రం ను అప్పగించాలి

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో మహిళ సంఘాల అధ్యక్షురాలు విజయ ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్యాక్స్ అప్పగించద్దని ప్యాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రానికి గన్ని సంచులు పంపిం చడం సరికాదని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ప్యాక్స్ వారే కొనుగోలు చేశారు గత పంట నుండి మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి కి చెందాలని ఉద్దేశ్యం తో ప్యాక్స్ నుండి మహిళ సంఘాల ఐకేపీ అప్పగించారు దీంతో కొనుగోలు సంబం ధించిన ట్యాబ్, వస్తువులు వేలు ఖర్చు పెట్టి తెచ్చి ధాన్యం కొనుగోలు చేశాం. ఒక్క పంట మాత్రమే కొనుగోలు చేయడం తో మళ్ళీ ప్యాక్స్ కు జిల్లా అధికారులు అప్పగించడం తో వేలు పెట్టి ఖర్చు చేసిన ఖర్చు భారం పడటమే కాకుండా ఆర్థికంగా నష్టం పోతున్నామని సంబంధించిన అధికారులు స్పందించి మహిళ సంఘాల కే ధాన్యం కొనుగోలు కేంద్రం ను అప్పగించాలని మహిళ సంఘాల సభ్యులు,రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు దండుగుల నర్సవ్వ, పద్మ, సామల్ల నిర్మల, పులి వర లక్ష్మీ, కదరీ మణెమ్మ, కొమ్ము కవిత, రజిత, నాగరాణి,రైతులు బోదాసు ఎల్లయ్య ఉన్నారు.

## పోలీస్ సిబ్బందికి ఎల్వి ప్రసాద్ కంటి పరీక్షలు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పోలీస్ సిబ్బందికి ఎల్వి ప్రసాద్ ఆసుపత్రిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిభిరంలో సీఐ వీర ప్రసాద్, వేములవాడ ఎస్సై, పోలీసు సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహి ంచుకున్నారు. కంటి సమస్యలు ఉన్నవారికి ఆసుపత్రి వారు సూచనలు చేశారు. దృష్టి లోపం ఉన్నవారికి కంటి అద్దములు ఉచితంగా అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఏ నిఖిల్, వై రాజ్ కుమార్, ఏ నాగరాజు, బి భార్గవి పాల్గొన్నారు.

### రేపు కలెక్టర్ కార్యాలయం ఎదుట

## నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన

**సూర్య,ఇల్లంతకుంట**



రేపు( సోమవారం)న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలను ధరించి నిరసన ప్రదర్శన కార్యక్రమానికి ఏమ్మార్పిఏస్ అధ్యక్షులు, కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని జిల్లా ఎమ్మార్పి ఏస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని దేశ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తూ,దాడి కి యత్నం చేసిన రాకేష్ కిషోర్ పై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలగలరని కోరారు.ఈ సమావే శంలో ఎం ఏస్ పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, మండ ల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు కాసుపాక శంకర్ మాదిగ, సావనపెల్లి ప్రభాకర్ మాదిగ, కాసుపాక రమేష్ మాదిగ, సావనపెల్లి రాములు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వేములవాడ**




వేములవాడ పట్టణంలోని బాలానగర్ లో అనా రోగ్యంతో మరణించిన తిరుమల్ రెడ్డి విజయ్ రెడ్డి భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, రాయపు రెడ్డి, థామస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి ,యాశ్వంత్ రెడ్డి ,గుడిసె దేవరాజు తదితరులు ఉన్నారు.

## భీమన్న ఆలయంలో భక్తులకు ఆర్జిత సేవలు

### - ఈవో ఎల్ రమాదేవీ

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానము

వేములవాడ - 505 302, రాజన్న సిరిసిల్ల జిల్లా - తెలంగాణ రాష్ట్రం.

STD : 08723
E.O.Office : 236040
Temple : 236550
E.O.Resi : 236043
Fax : 236540

ప్రెస్ నోట్

తేది: 11/10/2025.

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము, వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా

శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానము ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులు చేపట్టుచున్నందున భక్తుల సౌకర్యార్థం, భక్తులు మొక్కు బడులు మరియు ఆర్జిత సేవలు తీర్చుకొనుటకు, అనగా కోడె మొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్య కళ్యాణము, చండీ హోమం, మొదలగు మొక్కుబడులు తీర్చుకొనుటకు తేది: 11-10-2025 శనివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద అన్ని ఏర్పాట్లు చేయనైనది. శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయములో నిత్య కైంకర్యములు (ఏకాంత సేవలు) యథావిధిగా జరుపబడును. కావున భక్తులు గమనించి సహకరించగలరని మనవి.

కార్యనిర్వహణాధికారి.

శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో భక్తుల మొక్కు బడులు, ఆర్జిత సేవలు భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నట్లు ఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోడె మొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్యం కల్యాణము, చండీ హెూమం, మొద లగు మొక్కుబడులు నిర్వహించు కోవుటకు శనివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయములో నిత్య కైంకర్యములు (ఏకాంత సేవలు) యథావిధిగా జరుపబడునని, భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి..

**సూర్య, బోయినపల్లి**



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బోయినపల్లి మండల పరిధిలోని తడగొండ లో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. సీఎంకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిజెఐ పై దాడికి నిరసనగా... గంభీరావుపేట బంద్ ప్రశాంతం

**- న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తి కి రక్షణ లేకపోతే ఎలా..?**

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**



**సూర్య గంభీరావుపేట**

సిజెఐ గవాయిపై దాడి కి నిరసనగా గంభీరావుపేట బంద్ కు జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపునివ్వడంతో శనివారం దుకాణదారులు వ్యాపారులు కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో దేనికైనా స్వాతంత్రం ఉందని భారత ప్రజాస్వామ్య ప్రతీకకు ప్రతిరూపమైన న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తి కి రక్షణ లేకుండా పోతే ఎలాగని మండిపడ్డారు 80 సంవత్సరాలుగా దళిత సమాజం ఎన్నో అవమానాలను ఓర్చుకుని ఎన్నో దాడులకు గురైన ప్రతి దాడులకు ఎన్నడూ దిగలేదన్నారు. దళిత ప్రధాన న్యాయమూర్తి పై అగ్రకుల లాయరు దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడి ప్రజా స్వామ్యానికి మాయని మచ్చని, ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి చేసిన దుండగుని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ లు ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఏడ బోయిన రాజు మండల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు బార ధనరాజ్ బండమీది దేవయ్య శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్ దారా శివకుమార్ జీడి వంశీ కడారి సందీప్ కలట్ల శ్రీనివాస్ దాసరి చంద్రం ఎగదండి రామస్వామి ఇక్బాల్ బాయి బిస్క సతీష్ టేకుమల రాజనర్స్ ఎగదండి అర్జున్ బండ రాజు ఎగదండి రవి మేడిపల్లి సతీష్ కలట్లా రాములు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 12 అక్టోబర్ 2025 4


# సేంద్రీయ ఎరువుల తయారీకి రాయితీ కల్పించాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




కేంద్ర ప్రభుత్వం సేంద్రీయ ఎరువుల తయారీకి రాయితీ కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల ఇందిరా భవన్ లో శనివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పప్పు దినుసులు నూనె గింజలకు మద్దతు ధరకు అదనంగా ప్రోత్సాహకంగా 200/- అంది ంచారు అన్నారు. కేంద్రం రాష్ట్రం సమన్వయంతో పప్పు దినుసులు, నూనె గింజలకు రూ.1000 ప్రోత్సాహకం అందించాలి అన్నారు.పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగు చేపట్టాలంటే కోతుల బెడద నివారణ తో పాటు గిట్టుబాటు కల్పించాలి అని సూచించారు. రసాయనిక ఎరువులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ,ప్రోత్సాహకాలు సేంద్రీయ ఎరువులకు అందించాలి. ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగంలో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని, సేంద్రీయ ఎరువుల వినియోగం పెరగాలని చెప్పడం హర్షించదగ్గ విషయం అన్నారు. దన్, ధాన్య కృషి యోజన ప్రధాన మంత్రి భవిషత్ కార్యాచరణ రూపొందించాలి అన్నారు. కోతుల పునరుత్పత్తి నిలిపి వేసేలా ప్రతి జిల్లా లో స్టెరిలైసేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. రైతులు పంట సాగుల రక్షణ కోసం పంట చుట్టూ సోలార్ ఫెన్సింగ్ పై 50 శాతం రాయితీ ఇవ్వాలి అన్నారు.రసాయనిక ఎరువుల అధిక వినియోగం తో ఆరోగ్య సమస్యలు తలెత్తు తున్నాయి.పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారి ంచేందుకు ఇంటి అవసరాల కోసం సేంద్రీయ సాగు చేపడుతున్నారు. భారత ప్రధాన మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం రేవంత్ రెడ్డి, చట్ట సభలకు ఎన్నికైన ప్రతినిధులందరికీ లేఖ రాస్తాను అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గాజెంగి నందయ్య, బండ శంకర్, కొత్త మోహన్, గంగాధర్, ధర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి తోటి జాతి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసెంగ వేణు**

**సూర్య,రాయికల్**



ఆదివాసి తోటి జాతి సమస్యల పరిష్కారానికి మద్దతు ఇవ్వాలని కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ని కలిసి నట్లు తోటి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురిసె ంగ వేణు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఉద్యమాలలో వామపక్షాల పద్ధతి తప్పనిసరి అని,రాజ్యాంగ పర హక్కులను కాల రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టే తరుణంలో ఆదివాసి తోటి జాతి హక్కులను అమలు పరిచే వైపు పోరాటంలో వామపక్షా లు గట్టి గళం కూడా వినిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ కౌన్సిల్ మెంబర్ చాడ వెంకట్ రెడ్డి ని కలిసి విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుండి ఆదివాసి బిడ్డలకు ముఖ్యంగా తోటి జాతి పివిటిజీలకు కావలసిన మౌలిక సదుపా యాల సంఘర్షణ పోరాటంలో ప్రజా సంఘాలతో పార్టీల ఆవశ్యకత ఎంతో ఉందని, అందుకే అన్ని పార్టీల నాయకుల్ని కలుస్తూ తమ జాతి పడుతున్న వేదనను వివరిస్తూ మద్దతు కోరుతున్నామని ఆయన అన్నారు.వెంటనే స్పందించిన చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ ముందుగా తోటి జాతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపికైన కురుసంగ వేణు అభినందిస్తూ,ఆదివాసి ఉద్య మాలలో చురుకైన పాత్ర ఎంతగానో వేణుది ఉందని,దాదాపు 20 నుండి 25 సంవత్సరాల ఉద్యమ భావాజాలనే ప్రస్తావిస్తూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తమ జాతికి అందిస్తానని, ఆదివాసీలు పడుతున్న అష్ట కష్టాలు తన అను భవించి ఉన్నానని,గమనించి ఉన్నానని ఆదివాసి జాతిగా బిడ్డగా పుట్టక పోయినా వారి కష్టాలు కన్నీళ్లు తను ఎరిగి ఉన్నవా డని ఆయన అన్నారు.నా పరంగా,పార్టీ పరంగా వ్యక్తిగతంగా వ్యవస్థ పరం గా తాను ఆదివాసి తోటి ఆదివాసి పివిటిజీలకు ఆదివాసీల న్యాయబ ద్ధమైన ఉద్యమాలకు తప్పకుండా మద్దతు అందిస్తానని తెలిపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి తోటి జాతి రాయికల్ మండల నాయకులు కురిసేంగా సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష వాదులంతా ఏకం కావాలి

**- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి**

**సూర్య మేడిపల్లి**




మండలంలోని కొండాపూర్ గ్రామంలో శనివారం రోజు సిపిఐ పార్టీ కౌన్సిల్, కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కామ్రేడ్ చింతకింది నర్సయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగురవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆనాటి తరాల చింతకింది నర్సయ్య త్యాగాలు నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. చింత కింది నర్సయ్య చేనేత కార్మికునిగా సోలాపూర్ లో పనిచేస్తూ ఈ ప్రాంతం లో ఎర్రజెండాను స్థాపించి దొరలపై పోరాటాలు చేసి, దున్నే వానికి భూమి, కార్మికులకు వేతనాల పెంపు వంటి పోరాటాలలో ప్రజలకు చేరువై గ్రామానికి సర్పంచ్ గా సేవలందించిన వ్యక్తి అని అన్నారు. సిపిఐ పార్టీ తల్లి లాంటిదని, ఆపరేషన్ కగార్ ను ఆపాలని ప్రశ్నిస్తుంది, నిలదీస్తుంది, ఖండిస్తుంది అని అన్నారు. మోడీ, అమిషా లను గద్దె దింపేందుకు వామపక్ష వాదులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్నా విశ్వనాథం, ఏఐటీయూసీ ఎండి ముక్రం, జిల్లా సహాయ కార్యదర్శి ఇనుగురాళ్ల భూమేశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అక్రమ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బొల్లె లక్ష్మణ్, మేడిపల్లి మండల కార్యదర్శి ములుగురి హనుమంతు, అన్ని గ్రామాల కార్యదర్శి, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం మేడిపల్లి భీమారం మండలాలలోని గ్రామాలలో పర్యటించి రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## అలరించిన విద్యార్థుల స్వాగత వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులచే శనివారం నిర్వహిం చిన స్వాగత వేడుకలు అంబరానంటినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ఛైర్మన్ యాద రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించినారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని , ఈ కోర్సులు లోకల్ టు గ్లోబల్ ఉపాధి అవకాశాలనుస్తాయని తెలి పారు. అవకాశాలను వెతుక్కోకుండా సృష్టించడం నేర్చుకోవాలని, ఉద్యోగం కోసం కాకుండా పది మందికి ఉపాధినిచ్చే విధంగా విద్యనభ్యసించాలని పేర్కొన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్ ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బి మల్లేశం, కామర్స్ అధ్యాపకులు రాకేష్ ,అఫ్సర్ , అక్బర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన యువకులు

**సూర్య పెగడపల్లి**

చెన్నై లోని తాంబ్రాంలో ఎస్ ఐ వి ఈ టి కాలేజీలో వరల్డ్ కరాటే మార్షల్ అసోసియేషన్ నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెంప్ట్ లో మండలంలోని బతక పల్లి, నందగిరి గ్రామాలకు చెందిన క్యాస రాజశేఖర్, గాజుల రాకేష్ లు మార్షల్ ఆర్ట్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు. పురస్కారం అందుకున్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పురస్కారం తనకు రావడం పట్ల ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, తోటి క్రీడాకారులు, మండల గ్రామ ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు ట్రాక్టర్ యాజమానుల ధర్నా

**- డబ్బులు డిమాండ్ చేస్తూ మొరం రవాణా అడ్డుకుంటున్నాడని ఆరోపణ**

**సూర్య మెట్‌పల్లి**




తమ జీవనోపాధిపై దెబ్బ కొడుతు న్నాడని ఆరోపిస్తూ ట్రాక్టర్ యజమా నులు, డ్రైవర్ లు ఓ మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు ధర్నాకు దిగి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మెట్పల్లి పట్టణానికి చెందిన 23 వార్డు బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఓజ్జెల బుచ్చిరెడ్డి మొరం తరలింపును అడ్డుకుంటున్నాడని ఆరోపిస్తూ పట్టణానికి చెందిన కొందరు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ లు మాజీ కౌన్సిలర్ బుచ్చిరెడ్డి ఇంటి ముందు ఆందోళనకు దిగి నిరసన తెలిపారు. అన్ని రకాలుగా పర్మిషన్ పత్రాలతో మొరం తరలిస్తున్నామని వారు తెలిపారు. అయినా కూడా ఓజ్జెల బుచ్చిరెడ్డి వాటిని అడ్డుకుని మా జీవనోపాధి దెబ్బతీస్తున్నారని, ప్రభుత్వానికి పన్నులు చెల్లించి లీగల్ గా తరలిస్తున్నామని చెప్పిన వినకుండా మొరం తరలించాలంటే తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని ఆరోపించారు. డబ్బులు ఇచ్చేది ఉంటే తన కార్యాలయానికి వచ్చి మాట్లాడాలని తెలిపాడని కార్యాలయానికి వచ్చిన తర్వాత డబ్బుల విషయం మాత్రమే మాట్లాడాలని లేకపోతే మాట్లాడేది లేదని వెళ్లిపోయాడని అందుకోసమే ఆయన కార్యాలయం ఎదుట బైఠాయించినట్లు వారు తెలిపారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లను అక్కడి నుండి పంపించి వేశారు.అనంతరం ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ లు పోలీస్ స్టేషన్ లో మాజీ కౌన్సిలర్ పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వృద్ధుల్లో మనోనిబ్బరం నింపేందుకు అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల టౌన్**



వృద్ధుల్లో మనో నిబ్బరం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహి స్తున్నట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసో సియేషన్ రాష్ట్ర కార్య దర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల్లో ఆత్మహత్య ల నివారణ-పిల్లల భాధ్యత అనే అంశం పై అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు. రాష్ట్రం లో వృద్ధులు ఎక్కడ ఆత్మ హత్యలు చేసుకున్నా వెంటనే విచారణ జరిపించాలన్నారు. తల్లిదండ్రులైన వృద్ధులు ఆత్మహత్య లకు పాల్పడకుండా పిల్లలు భాధ్యత వహించాలన్నారు. స్వంత ఇంటిలో నుంచి గెంటి వేయడం, వృద్ధులను వసతి గృహాల్లో, అనాధ శరణాలయాల్లో చేర్పించడం, ఆస్తులను బలవంతంగా, మాయ మాటలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని కూడా పోషించక పోవడం తోనే తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని వాటి నివారణకు సీనియర్ సిటి జెన్స్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర సింహా రావు సూచనల్తో రాష్ట్ర వ్యాప్తముగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మన్నారు. వృద్ధుల్లో ఆత్మహత్యల నివారణకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మానసిక వైద్యులను నియమించాలని కోరారు.ఈ సదస్సులో మాజీ మున్సిపల్ ఛైర్మన్ జీ. ఆర్. దేశాయ్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారులు పీ. సీ. హన్మంత్ రెడ్డి, విఠల్, పట్టణ అధ్యక్షులు మానాల కిషన్, యువజన, మహిళా సంఘాల ప్రతినిధులు ధోనూరి భూమావారి, కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, కరుణ తది తరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 12 అక్టోబర్ 2025 5


# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పు

**- పీఎం దన్ ధాన్య యోజనకు ప్రధాని మోడీ శ్రీకారం - సాగుపై రైతులకు నమ్మకం పెంచేలా**

**- దేశవ్యాప్తంగా వంద జిల్లాలు - తెలంగాణ నుంచి ఐదు జిల్లాలకు అవకాశం- దూరదర్శన్ లో వీక్షించిన నాయకులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది.. బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పీఎం దన్ ధాన్య యోజన పథకాన్ని శనివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ లాంచనంగా ప్రారంభించారు. ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ రైతులతో వర్చువల్ గా మాట్లాడిన సన్నివేశాన్ని మండల కేంద్రంలోని రైతు కేంద్రాల్లో దూరదర్శన్ ద్వారా వీక్షించారు. ఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. వ్యవసాయం చేసేందుకు రైతుల నమ్మకాన్ని పెంచడమే కాకుండా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

### రైతులకు అండగా కేంద్ర ప్రభుత్వం

దేశ వ్యాప్తంగా వ్యవసాయ విప్లవం తీసుకొచ్చేందుకు మోదీ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. దేశంలోని వెనుక బడిన జిల్లాలో వ్యవసాయ స్థిరీకరణ చేసేందుకు, రైతులకు అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం ధన్ ధాన్య యోజన పథకాన్ని తీసుకొచ్చింది. ఈ స్కీంను ప్రధాని



నరేంద్ర మోదీ ఢిల్లీలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో జరిగిన సమావేశంలో రైతులను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా రైతుల ఆదాయం పెంచడంకోసం తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా వ్యవసాయంపై రైతులకు వస్తుంది. అలాగే రైతులకు శిక్షణా కార్యక్రమాలను చేపట్టనున్నారు.

### తొలి దశలో దేశంలోని 100 జిల్లాలు

తొలిదశలో పీఎం ధన్ ధాన్య యోజన పథకాన్ని ఉత్పాదక ఉన్న 100 వ్యవసాయక జిల్లాల్లో అమలు చేయనున్నారు. తొలుత తెలంగాణలోని జనగామ, నారాయణపేట, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్లో అమలు చేయనున్నారు. అదే విధంగా ఏపీలోని అల్లూరి, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో ప్రారంభించనున్నారు. ఆత్మనిర్భర్ భారత్ తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించనున్న ఈ పథకం అమలు, పర్యవేక్షణ కోసం ఇప్పటికే కొంతమంది అధికారులను ఎంపిక చేశారు. వెనుకబడిన జిల్లాల్లోనే ఈ పథకాన్ని ముందుగా అమలు చేయనున్నారు. ఆ ప్రాంతాల్లో సాగు నీరు దొరక్కపోవడం, ఎరువులు దొరక్కపోవడం, భూసారం సరిగా లేకపోవడం ఇలా అనేక కారణాలు ఉన్నాయి. అయితే ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.24,000 కోట్లను ఖర్చు చేయబోతోంది. ఆ 100 జిల్లాల్లో వ్యవసాయ విప్లవం తేవాలని భావిస్తోంది.

### ఆరేళ్ల పాటు అమలులో ఉండేలా

పీఎం ధన్ ధాన్య యోజన పథకం 2025 నుంచి 2031 వరకు 6 సంవత్సరాలపాటు అమలులో ఉంటుంది. ఈ స్కీంతో 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం అందే ప్రణాళితో ముందుకు వెళ్తోంది. దిగుబడి తక్కువగా ఉన్న, ఎక్కువ పంటలను పండించని, బ్యాంక్ రుణాలు సరిగా అందని జిల్లాలను అధికారులు ఎంపిక చేయనున్నారు. ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంపై ఆసక్తి పెరిగి పురోభివృద్ధి పెరిగే అవకాశం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. రైతులకు సాగుపై ఆసక్తి పెంచి వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తెచ్చింది. మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు బంగారు రమేష్, పొన్నమనేని దేవేందర్ రావు, ఆడెపు రాజు, మాదాసు సతీష్, జిన్నా రామచంద్రారెడ్డి, సీఈవో కొల్లేటి శ్రీనివాస్, ఏ ఈ ఓ ఈశ్వర్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ ప్రేమ్ కుమార్, పొట్యాల మొండయ్య,సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ఏనగంటి రవి, రానావేన శ్రీనివాస్, కదురు మల్లారెడ్డి ,చలిగంటి రామచంద్రం, చిలువేరు సంపత్ కుమార్, మాదాసి చందు, రమేష్ ,రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ సత్తా చాటాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ హెూదాలో బహుజన్ సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి పెగ నరేష్,పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామానికి చెందిన పోతరవేన శిరీష ఇటీవల మృతి చెందింది. కాగా 2010-11 పదవ తరగతి స్నేహితులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలు కూతురు పేరుపైన పోస్ట్ ఆఫీస్ సుకన్య ఎకౌంట్లో రూ 10 వేలు జమ చేసి తమ ఉదార స్వభావాన్ని నిరూపించు కున్నారు. స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మానస, స్వప్న, రమ్య, మౌనిక, ప్రియాంక, దర్మల రవి, రాజు, ప్రశాంత్, స్వామి, హరీష్, కుమారస్వామి, మహేష్, బాబర్ పాషా, నవీన్ రెడ్డి, రాజు రెడ్డి, మహేం దర్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

**సూర్య - సుల్తానాబాద్**




రైతు సోదర సోదరీమణులకు రూ.42, 000 కోట్లు విలువైన వ్యవసాయ పథకాలను రూపొందిస్తూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనా కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు రైతులతో కలిసి వీక్షించారు. అన్నదాతల గౌరవం, సమృద్ధి భారత్ నిర్మాణం కోసం పీఎం ధన్-ధాన్య యోజన, దళహన్ ఆత్మనిర్భర్ మిషన్, వ్యవసాయ అవసర సదుపాయాలు, పశుసంవర్ధక, మత్స్యపాలన, ఆహార ప్రాసెసింగ్ రంగాలకు సంబంధించిన 1100కి పైగా పథకాలను ప్రధాని మోదీ ప్రారంభించి శిలాన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎస్. మనోహర్, డైరెక్టర్లు బొజ్జ మల్లయ్య, బావు రాజేందర్, అప్పాల తిరుమల, పాపని లక్ష్మినారాయణ, బండ శంకర్, ఇల్లందుల శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తోపాటు రైతులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ లో పిచ్చికుక్కల స్వైర విహారం

**సూర్య ఎలిగేడు**

మండలం లోని సుల్తాన్ పూర్ గ్రామం లో పిచ్చి కుక్కల విరంగానికి అవదులు లేకుండా పోయాయి. నెల వ్యవదలో 22 పశువుల ను పిచ్చి కుక్కలు కరిచినవి.అందులో 8 పశువుల కు రేబిస్ వ్యాపించి మృత్యు వాత పడ్డాయి.రోజు రోజు కు పిచ్చి కుక్కల మూలంగా ఏమి జరుగుతుందోనని గ్రామస్థులు బిక్కు బిక్కు మని జీవిస్తున్నారు. పిల్లలను బడుకి పంపాలంటే వారి తల్లి తండ్రులు ఆందోళన కు గురవుతున్నారు. మృత్యు వాత పడ్డ పశువుల్లో అన్ని పాలిచ్చే వి వాటి విలువ ఒక్కొక్కటి రూ 60 వేల కు పై బడినవేనని రైతులు ఆందోళన చెందు తున్నారు. కుక్క కాటుకు గురైన పశువుల కు గ్రామం లో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి పశు వైద్యాదికారి ఝాన్సీ, పశు మిత్రులు సమ్మయ్య లు వైద్యా సేవలు అందిస్తున్నారు. ఏది ఏమైనా పిచ్చి కుక్కల భారీ నుండి పశువులు, పిల్లలను ఎలా కాపాడు కోవాలని గ్రామస్తులు ఆందోళన చెందు తున్నారు.ఇప్పటి కైనా జిల్లా ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థులు ఆటలతో పాటు చదువులో రాణించాలి

**-ఎస్. జి. ఫ్ ఆటలలో ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన క్రిసెంట్ హై స్కూల్, విద్యార్థిని కె. పల్లవి**

**- అభినంధించిన కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విద్యార్థులు ఆటలతోపాటు చదువులో రాణించాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన ఎస్. జి. ఎఫ్ క్రీడా పోటీలలో క్రిసెంట్ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. తమ అద్భుత ప్రదర్శనతో 200 మంది జోనల్ స్థాయి క్రీడాకారులతో పోటీ పడి రన్నింగ్ లో కె. పల్లవి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని ఎస్సై వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా శనివారం కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ విద్యార్థిని నీ అభినందిస్తూ రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ అమ్మాయినీ ఆదర్శంగా తీసుకోని బాలికలు చదువుతో పాటు, ఆటలలో కూడా ముందు ఉండాలని, ఆటలలో రాణిస్తే స్పోర్ట్స్ కోట లో కూడా మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఏఎస్ఐ నీలిమ,స్కూల్ చైర్మన్ ఎస్ డబ్ల్యూ ఆయాజ్, సీఈవో సయ్యద్ తాహా బిలాల్ , ఎండి జమిరుద్దీన్, ప్రిన్సిపాల్ జాఫర్ ఖాన్, తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. “విద్యార్థుల కృషి, క్రీడాస్ఫూర్తి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం వలననే ఈ ఘనత సాధ్యమైందని భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఈ విజయానికి సహకరించిన వ్యాయామ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం, అందరికీ పాఠశాల తరఫున అభినందనలు తెలిపారు.

## ఆటో డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**సూర్య ఎలిగేడు**



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా చేర్చాలని ఎస్ ఐ మధుకర్ అన్నారు. మండల కేంద్రం లో ని ఆటో స్టాండ్ సంబందించిన డ్రైవర్స్ కు పలు అంశాల పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్స్ పాటించాలసిన నిబంధనలు వివరించారు.నలుగురికన్నా ఎక్కువ మంది ని తరలించ వద్దని డ్రైవర్ పక్కన ఎవ్వరు కూర్చో రాదన్నారు. ప్రతి రోజు ఆటో కండిషన్ లో భాగం గా బ్రేకులు టైర్ వీల్స్ ఆయిల్ ఇతరత్రా సరిచూసుకోవాలన్నారు. రోడ్డు గుండా ప్రయాణం చేసేటప్పుడు యాక్సిడెంట్స్ జరుగుతే వారిని ఫస్ట్ ఎయిడ్ నిమిత్తం సంబంధించిన ఆసుపత్రులకు తరలించి మానవత్వం చూపించాలన్నారు. అలాగే ఆటోలకు పైన హై వోల్టేజ్ బల్బులను బిగించి రాత్రిపూట ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా చూసుకుని ఆటోకు సంబంధించిన పూర్తి కాగితాలు ఉంచుకోవాలని అన్నారు. ప్రయాణికులు ఇబ్బంది గురై పోలీస్ స్టేషన్ లో ఫిటిషన్ ఇస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో ఎ ఎస్ ఐ లు శ్రావణ్ కుమార్, రామచంద్రం, ,శ్రీనివాస్ తదితర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వేధింపులు భరించలేకనే...చిరంజీవిని హత్య చేశారు

## - 24 గంటల్లో ఐదుగురు నిందితుల అరెస్ట్ - గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**సూర్య, సెంటినరీ కాలనీ**

వేధింపులు భరించలేకనే...కోట చిరంజీవి ని హత్య చేశారని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ సీటు-200 క్వార్టర్ లో మహిళ సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం కోట చిరంజీవి దారుణ హత్యకు గురైన విషయం విదితమే. ఈ హత్య కేసు లో ఐదుగురు నిందితులను శనివారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. ఎసిపి మడత రమేష్ వివరాలను వెల్లడించారు. మృతుడు కోట చిరంజీవి(35), తండ్రి పేరు:రాజయ్య, కులం ఎస్సీ నేతకాని చెందిన అనునతడు 8వ కాలనీ ప్రాంతంలోని న్యూ మారేడుపాక గ్రామానికి చెందిన నివాసి. ఇతను పోతన కాలనీలో మహాదేవ్ మీ సేవ సెంటర్ ని నడుపుకుంటూ జీవిస్తున్నాడు. ఇతని భార్య 2019 సంవత్సరంలో చనిపోయినది. ఈ క్రమంలో నిందితురాలు పొలవైన సంధ్యారాణి ఒకరోజు పని నిమిత్తం పోతన కాలంలోని మీ సేవకు వెళ్ళినప్పుడు చిరంజీవి తో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి నిందితురాలికి చిరంజీవి కాల్స్, మెసేజ్ చేసేవాడు. ఆ క్రమంలో మృతుడు నిందితురాలు అంటే ఇష్టమని తనతో ఉంటానని చెప్పి ఒప్పుకోక పోతే చంపుతానని బెదిరించడంతో నిందితురాలు సంధ్యారాణి భయపడి అతనితో మాట్లాడేది. కొంతకాలం తర్వాత అతనితో మాట్లాడక పోవడం, అతని దూరం పెట్టడం చేయడంతో నిందితురాలని, తన భర్తని, తల్లిదండ్రులను చంపుతానని బెదిరించేవాడు. రెండు నెలల క్రితం మృతుడి



చిరంజీవి వేధింపులు భరించలేక నిందితురాలు తన భర్తకు విషయం తెలుపడం జరిగింది. మృతుడు నిందితురాలు భర్తకు ఫోన్ చేసి నిన్ను నీ భార్యని చంపుతా మీ పరువు తీస్తా అంటూ బెదిరించేవాడు. నెల రోజుల క్రితం ఊర్లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా నిర్వహించడం జరిగింది. అయినా మృతుడు చిరంజీవి ప్రవర్తనలో మార్పు రాక పోగా నిందితురాలి ఊర్లో అందరితో తన గురించి చెడుగా చెప్తూ పెళ్లి చేసుకున్నానని, అతనితో లేచిపోయింది అని చెడుగా చెప్పేవాడు. తేది :10-10-2025 రోజున నిందితురాలు పనిచేసే సెంటినరీ కాలనీ సమాఖ్య కార్యాలయం వద్దకు చిరంజీవి రావడంతో సంధ్య రాణి భయపడి తన భర్త, అన్నయ్య కు ఫోన్ చేసి రమ్మనీ చెప్పింది. చిరంజీవి ఎంత చెప్పినా వినకుండా ఇబ్బంది పెడుతున్నాడని, ఎలాగైనా అతని చంపాలని నిందితురాలు, అన్న, నాన్న, భర్తతో చెప్పింది. చిరంజీవి ఆఫీస్ వద్దకి వచ్చి నిందితురాలి తో గొడవ పడుతుండగా అదే సమయంలో అక్కడికి వచ్చిన నిందితురాలి అన్న, భర్త, తండ్రి, బావమరిది చిరంజీవితో గొడవపడి చేతులతో కొట్టి చిరంజీవిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో నిందితురాలు తండ్రి తనతో తీసుకు వచ్చిన ఇనుపరాడు, చాకుతో గాయపరచగా, అన్న, బావమరిది అతని గట్టిగా పట్టుకున్నారు. నిందితురాలి తండ్రి చిరంజీవిని చంపాలని ఉద్దేశంతో రాడుతో చాలాసార్లు చిరంజీవి తలపై కొట్టడంతో తలపై బలమైన గాయమై అక్కడిక క్కడే మరణించాడు. మృతుడు కోట చిరంజీవి తమ్ముడైన కోట రామ్ చరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే.

**- ఐదుగురు నిందితుల అరెస్ట్...మూడు బైక్‌లు స్వాధీనం**

చిరంజీవిని హత్య చేసిన కేసులో ఐదుగురు ని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ మడత రమేష్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు లో భాగంగా హత్యకు పాల్పడిన నిందితులను పట్టుకొనుటకు ఏసీపీ మడత రమేష్ ఆధ్వర్యం లో మంథని సీఐ రాజు, గోదావరిఖని-2 టౌన్ సీఐ ప్రసాద్ రావు, రామగిరి ఎస్ఐలు టి శ్రీనివాస్, పి.దివ్య, కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్, ముత్తారం ఎస్ఐ రవికుమార్, సిబ్బంది శనివారం పెంచికల్ పేట్ ఎక్స్ రోడ్ వద్ద ఐఓసీ పెట్రోల్ బంక్ దగ్గర ఉదయం నమ్మద గిన సమాచారం మేరకు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా పట్టుకున్నారు. పొలవైన సంధ్యా రాణి(34), అనవేన మల్లయ్య(62),అనవేన నరేష్(37), పొలవెన కుమార్(36), పిడుగు చందు(26)లను వెంటనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపామని ఆయన తెలిపారు. మూడు బైకులు, హత్య కు ఉపయోగించిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

## అందరికి ఆమోదయోగ్యమైన బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని కేంద్ర మంత్రికి అభ్యర్థన

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు సంబంధించిన మానేరు డ్యామ్ పైన నిర్మించబోవు బ్రిడ్జ్ నిర్మాణం అందరికి ఉపయోగపడేలా, మూడు మండలాల ప్రజలకు కరీంనగర్ అత్యంత చేరువ అయ్యేలా నిర్మించాలని, తద్వారా మీరిచ్చే కేంద్ర నిధులు సద్వినియోగం అవుతాయని, ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని బ్రిడ్జ్ JAC చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అభ్యర్థన చేశారు. ఈ బ్రిడ్జ్ విషయంలో కొంతమంది స్థానిక, నియోజకవర్గ స్థాయి నాయకులు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారి స్వార్థ ప్రయోజనాల కొరకు బ్రిడ్జ్ రూట్ విషయంలో అధికారులను తికమక పెడుతున్నారు.కావున తమరు అధికారులకు సరైన దిశనిర్దేశం చేసి అందరికి ఉపయోగపడే రూట్ ని నిర్ణయించి ఆ రూట్ లోనే బ్రిడ్జ్ నిర్మాణం జరిగేల చూడాలని మూడు మండలాల ప్రజలందరి తరపున మరొక్కసారి అభ్యర్థించటం జరిగింది. ఈ బ్రిడ్జ్ నిర్మాణాన్ని బలపరుస్తూ మూడు మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్దఎత్తున స్వచ్చందంగా సంతకాలు చేసినటువంటి ప్రతులను కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి అందజేయడం జరిగింది.

## రోడ్డుపై గుంత... లేదు ఇక చింత...

**- రోడ్డుపై మట్టితో గుంతలను పూడ్చిన లంక మల్లేశం**

**సూర్య రామడుగు**



కరీంనగర్ గోపాల్ రావు పేట ప్రధాన రహదారి రామడుగు మండలం రామచంద్రాపూర్ నుంచి గుండి వెళ్లే మార్గంలో గల ఆర్టీసీ బస్ స్టాప్ సమీపంలో గత పది రోజుల క్రితం నడిరోడ్డుపై ఒక గుంత పడింది. దీంతో వాహనదారులు పాదచారులు ఈ గుంత వల్ల తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఇటీ వల ఇద్దరి ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ఉన్న గుంత వల్ల ప్రమాదాలకు గురయ్యారు. సమస్యను గుర్తించిన స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లంక మల్లేశం శ్రమదానం చేసిమట్టితో గుంతలు పూడ్చి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు.

## ఎంపి నిధులతో బోరు బావి ప్రారంభం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపి నిధులతో నిర్మించిన బోరు బావిని బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బిజెపి హయాంలోనే సాధ్యమవుతుందని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని అన్నారు. కన్నాపూర్ గ్రామస్తుల వినతి మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించి తన ఎంపి నిధుల నుండి ఈ బోరు బావి నిర్మాణానికి చొరవ చూపారని తెలిపారు. ఈ ప్రాజెక్టు గ్రామంలో నీటి సమస్యను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రెడ్డి నరేందర్, బిజెపి నాయకులు కొయ్యడ అశోక్, మందడి జగ్గారెడ్డి, దాసరి సంపత్, ఎల్కపెల్లి సంపత్, జానపట్ల రాజిరెడ్డి, వీరార్జున్, జాలి రమణారెడ్డి, నాంపెల్లి రవి, రాజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లేశం, ముదిరాజ్ సంఘం నాయకులు నూనె పోశయ్య, భూమయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం(ఈఅండ్‌ఏం) కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ జీఎం(ఈఅండ్‌ఏం, సిహెచ్‌పి) సోమయాజుల వి.రామమూర్తి శనివారం ఆర్జీ-2 ఏరియా ని సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం రాముడు, డిజిఎం(ఐఈడీ)మురళీ కృష్ణ, డిజిఎం(ఎఫ్ అండ్ ఏ) రామచంద్ర, ఎస్టేట్స్ అధికారి సునీత, ఐటీ అధికారి అశ్విని,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మొహమ్మద్,ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వేణు,వర్క్ షాప్ ఇంజనీర్ శ్రీనివాస్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన శ్రీవానిని సన్మానించిన బిజెపి శ్రేణులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి వెంకటేశం- దేవేంద్రల చిన్న కూతురు రాజురి శ్రీవాణి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 2 లో 672 ర్యాంకు సాధించి సహకార సొసైటీఅసిస్టెంట్ రిజిస్టర్ గా ఉద్యోగం సాధించడం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రానికి చెందిన బిజెపి శ్రేణులు శ్రీవానిని శనివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు పోన్ చెట్టి రాకేష్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన శ్రీవాణి తల్లిదండ్రుల సహాయంతో ప్రభుత్వ విద్యాసంస్థలలోనే డిగ్రీ వరకు చదివి మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించడం గ్రామానికి ఆదర్శమని ఆమెను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిశెట్టి శ్రీహరి, గుగ్గిల సాగర్, మార్త రాజు, వెంగళ వెంకటేష్, బత్తుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా జిల్లా స్థాయి చదరంగ పోటీ

**సూర్య ఎలిగేడు**



పెద్దపల్లి జిల్లా స్థాయి చదరంగ పోటీలు ఎలిగేడు మండల కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 69వ ఎస్ జి ఎఫ్ పెద్దపెల్లి జిల్లా స్థాయి 14,17 సంవత్సరాల బాలబాలికల చదరంగ పోటీలు ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ పోటీలకు జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 200 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ చదరంగం గొప్ప ఆలోచనా శక్తిని ఇస్తుందన్నారు.విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. మేధో సంపత్తికి చెందిన క్రీడ కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడపై ఎక్కువ దృష్టి సారించాలని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలే గానీ, కుంగిపోవద్దని సూచించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, భాను, ఎలిగేడు మండల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు తాటిపల్లి సతీష్ బాబు, ఆర్గనైజర్ అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, పాఠశాల విద్య కమిటీ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, వెంకటేష్, జావిద్, భాగ్యలక్ష్మి, సరస్వతి,నజియా, వెంకటలక్ష్మి,సత్యం, సురేష్, అజయ్, నరేష్,శేఖర్, అంజన్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య కరీంనగర్**

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఢిల్లీ వారిచే స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, డైట్ కళాశాల యందు నిర్వహించబడుతున్న సంస్కృత అధ్యయన కేంద్రాల్లో 2025 బి26 విద్యా సంవత్సరానికి గాను సంస్కృతం సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్కృత అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎం లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. సంస్కృత భాషా పరిచయం లేనప్పటికీ, సంస్కృతం నేర్చుకోవాలనె ఆసక్తి కలిగిన 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ సర్టిఫికెట్ కోర్స్ కు అర్హులని చెప్పారు. గత సంవత్సరం విశేషంగా వివిధ రంగాలకు చెందిన100 మంది ఈ కోర్సులో ప్రవేశం పొంది పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. సరళ సంభాషణ మాధ్యమంగా తరగతులు నిర్వహించబడునని తెలిపారు. గృహిణీలు, విద్యార్థులు, భాషాభిమానులు, ఉద్యోగస్తులు , విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని సంస్కృత భాషా వ్యాప్తికి తోడ్పడాలని కోరారు. సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించిన పూర్తి వివరాలకై అధ్యయన కేంద్రం శిక్షిక లెక్కల రమ ను 8897393860 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

# రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన ఎమ్మెల్యే

## - తారు రోడ్డు నిర్మాణానికి హామీ

సూర్య గంగాధర



గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మకంటిపల్లికి వెళ్లే రోడ్డుకు చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం మరమ్మత్తులు చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురైందని, గుంతల మయంగా మారిన రోడ్డుపై గ్రామానికి వెళ్లడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డట్లు తెలిపారు. కోతకు గురైన రోడ్డుకు మరమ్మత్తులు చేయించి ఇబ్బందులు తొలగించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు విజ్ఞప్తి చేయగా స్పందించి రోడ్డు మరమ్మత్తుకు నిధులు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై మట్టిని పోసి మరమ్మత్తులు చేయించి సమస్య ను తొలగించారన్నారు. తారు రోడ్డు వేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని అన్నట్లు పేర్కొన్నారు. సమస్య స్పందించి నిధులు మంజూరు చేసి రోడ్డుకు మరమ్మ త్తులు చేయించడంతో పాటు తారు రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ నివాస్, దూలం వీరేశం, సాగి అజయ్ రావు, సాగి నర్సింగారావు, గడ్డం అంజయ్య, దూలం ఆంజనేయులు, బైరిశెట్టి సంపత్, గడ్డం జానీ, దూలం తిరుపతి, బత్తిని శ్రీనివాస్, బైరిశెట్టి ప్రవీణ్, బొమ్మ కంటి నవీన్, గ్రామస్తులు ఉన్నారు.

# పదేళ్లు ప్రజలకు డోఖా చేసి బాకీ కార్డులు పంచుతారా

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

సూర్య కరీంనగర్



60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చుతే పదేళ్లలో తెలంగాణ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి అప్పుల పాలు చేసింది చాలక ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డులు పంచుతారా అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిచ్చిన ఏఏ హామీలు నెరవేర్చ లేదో అవన్నీ కార్డులో పొందు పరిచారు. 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ఇంకొక వైపు పొందు పరచి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పదేళ్లు తెలంగాణ ప్రజలను డోఖా చేసినందుకు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినందుకు ప్రజలకు ముందు క్షమాపణ చెప్పాలని డోఖా చేసింది చాలక అనేక సంక్షేమ పథకాలతో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రజలు బీఆర్ఎస్ నాయకుల నాటకాలను గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుల వైఖరి మార్చుకోకుంటే ప్రజలే తరిమికొడతారని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. నగరంలోని అన్ని డివిజన్లలో కార్డులు పంపిణీ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, ఆమెర్, దండి రవీందర్, తంగెళ్ల కిరణ్, ఆస్తాపురం రమేష్, నెల్లి నరేష్, మేరాజ్, షబానా మహమ్మద్, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, జూపాక సుదర్శన్, కీర్తి కుమార్, కొట్టే ప్రభాకర్, మహమ్మద్ భారీ, బషీర్, ఖలీల్, తోట అంజయ్య, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల హక్కులేవీ యాజమాన్యం భిక్ష కాదు

## - ఎల్ఐసి జోనల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

సూర్య కరీంనగర్

ప్లాటినం జూబ్లీ జరుపుకుంటున్న ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తన ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లు అధిగమించి ఉద్యోగుల హక్కులు సాధించిందని, ఇవేవీ యాజమాన్యం ఉద్యోగుల మీద ప్రేమతో దయతో ఇచ్చినవి కాదని యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ రవీంద్రనాథ్ అన్నారు. స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన కరీంనగర్ డివిజన్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 29వ మహాసభలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. 2004 నుండి సర్వీస్ టాక్స్ కు వ్యతిరేకంగా ఆ తరువాత జీఎస్టీకి వ్యతిరేకంగా మనం చేసిన పోరాట ఫలితంగా ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టిని ఎత్తివేసారని ఇది గొప్ప విజయం అని అన్నారు. 2019 తర్వాత మనం చేసిన నిరంత పోరాట ఫలితంగా అతి త్వరలో ఎల్ఐసి లో అసిస్టెంట్ల నియామకం జరగబోతున్నదని ఆయన తెలిపారు. కాబట్టి పోరాటాల ద్వారా మాత్రమే ఫలితాలు సాధిస్తామని దానికి సభ్యులందరూ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలకు వ్యతిరేకంగా ఉందని ఎల్ఐసి ని ప్రభుత్వరంగ సంస్థగా కొనసా గించాలంటే పోరాటం తప్పదని ఇందులో భావ సారుపేట కలిగిన ఉద్యోగులను సామాన్య ప్రజలను కలుపుకొని పోవాలని ఆయన పిలుపునిచ్చారు. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఏ రామ్మోహన్రావు అధ్యక్షత వహించిన ఈ మహాసభలను ఉద్దేశించి ప్రధాన కార్యదర్శి వామన్ రావు తొలిపలుకులు అందజేశారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడు తూ చరిత్ర మొత్తంలో భీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు అనేది యూనియన్ సాధించిన అతి గొప్ప విజయం అని అభినందనలు తెలియజేశారు. జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య మాట్లాడుతూ మనం అద్భుతమైన వేతన సవరణ పొందగలిగామంటే అందుకు కారణం ఎల్ఐసి బలంగా ఉండడమే అని మరి సంస్థ అలా బలంగా ఉండాలంటే దాని వెనుక వెన్నుదన్నుగా నిలిచే యూనియన్ కూడా బలంగా ఉండాలని అన్నారు. ఈరోజు వాట్సప్ యూనివర్సిటీలో వడ్డించి వార్చుతున్న అసత్యాలు అర్ధసత్యాలను మనం ఉద్యోగుల దృక్పథాన్ని దృష్టిని అనుసరించి అర్థం చేసుకోవాలని లేదంటే అసత్యాలని నిజమైన చరిత్రగా భ్రమపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ మహాసభలలో యూనియన్ జోనల్ కోశాధికారి శ్రీనివాసన్, ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు రవీందర్, వికాసాధికారుల సంఘం బాధ్యులు కమలాకర్, వాలిక్ సంఘం నాయకులు బుచ్చయ్య, సిఐటియు జిల్లా అధ్య క్షులు ముకుంద రెడ్డి, కార్యదర్శి రమేష్, ఇన్సూ రెన్స్ పెన్షనర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతం, డివిజనల్ నాయకులు సూర్యకళ బసవేశ్వర అనుపమ శ్రీలత పాల్గొన్నారు. స్థానిక డివిజనల్ ఆఫీస్ యూనిట్ నాయకులు సభ్యులతో పాటుఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల వ్యాప్తంగా ఉన్న 13 ఎల్ఐసి బ్రాంచ్ ల నుండి నాయకులు సభ్యులు 200 మందికి పైగా పాల్గొ న్న ఈ మహాసభలు విజయవంతం అయ్యాయి.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా వరల్డ్ ఎక్స్పో-2025

సూర్య కరీంనగర్



అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో వరల్డ్ ఎక్స్పో-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెంపొంది ంచడం లక్ష్యంగా అల్ఫోర్స్ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల విద్యా విధానాలు, సంస్కృతి, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు వంటి అంశాలపై విద్యార్థులు ఆకట్టుకునే ప్రదర్శనలు చేశారు. మన ప్రపంచం-మన అద్భుతం-మన జీవితం' నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ 29వ డివిజన్ అధ్యక్షురాలుగా రోళ్ల స్వప్న నియామకం

సూర్య కరీంనగర్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలను రాజకీయంగా ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తూ.. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో నూతన నియామకాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి సారథ్యంలో కరీంనగర్ పట్టణంలోని స్థానిక 29 వ డివిజన్ అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రోళ్ల స్వప్నని నియమిస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షురాలు యెన్నం రజిత రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా తన నియమానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలందరికి రోళ్ల స్వప్న కృతజ్ఞతలు తెలియజేసారు.

# బెస్ట్ లెక్చరర్ అవార్డు అందుకున్న దొగ్గలి స్వరూప

సూర్య కరీంనగర్



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీమణి, సాంఘిక గురుకుల కళాశాల మ్యాథమెటిక్స్ లెక్చరర్ దొగ్గలి స్వరూపకి 2025 బెస్ట్ లెక్చరర్ అవార్డు లభించింది. విద్యారంగంలో ఆమె చేసిన విశేష సేవలను గుర్తించి మన ఫౌండేషన్ ఈ అవార్డును ప్రకటించింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శాలువా కప్పి, మెమెంటో, సర్టిఫికేట్ అందజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

సూర్య కరీంనగర్




సంక్షేమ ట్రస్ట్ కపిల్ కుటీర్ శిశు సంరక్షణ కేంద్రంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో గల బాలికలతో ఆటలు ఆడించి అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి, సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ శ్రీరామోజు ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, సంరక్షణ కేంద్రం ఉపాధ్యక్షుడు వకులా వకులా-రాజారెడ్డి ఆధ్వర్యంలో బాలిక విద్యా ప్రాముఖ్యత, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిపియు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పూదరి శాంత చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, సాదినేని రమేష్, నాయిని స్వప్న సుందరగిరి సాయి కిరణ్ గౌడ్, కడే మహేష్, ఎడ్ల ప్రియాంక సంరక్షణ సిబ్బంది శ్రీనివాస్, కృష్ణవేణి, బాల సదన్ సూపరిండెంట్ సంతోషిని, కీర్తి, సరస్వతి, ప్రతాప్ పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు భీమన్న సన్నిధిలో దర్శనాలు, ఆర్జిత సేవలు

## - రాజన్న ఆలయ అభివృద్ధికి సహకరించాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం చేశారు. ఈ సందర్బంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోడె మొక్కుని ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. వేద పండితులు బ్రాహ్మణులు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20 తేదీన రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. 42 కోట్లతో రోడ్డు వెడల్పు 76 కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని స్పష్టం చేశారు. శ్రీశ్రీశ్రీ విధూశేఖర బారతి



శృంగేరి పీఠాధిపతి వారి అనుమతి సలహాలు సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామని, రాజన్న ఆలయంలో పనులు జరుగుతున్న నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు ఏదవిధిగా జరుగుతాయని తెలిపారు. పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులను క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను రాజన్న భక్తుల మధ్య ఊరేగింపుగా భీమేశ్వర్ ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించాం అని, (రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తున్నామన్నారు. రాజన్న భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని, లోకకళ్యాణం జరగాలని కోరుకున్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనల, సలహాలు తీసుకొని ముందుకు పోతున్నామని, రాజన్న భక్తులు, పరిరక్షణ కమిటీ సభ్యులు, ప్రజలు రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. రానున్న మరో వంద సంవత్సరాల వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని భరోసానిచ్చారు. రోడ్డు వెడల్పులో ప్రభుత్వ అధికారుల సహకారాలు మరవలేనివని కొనియాడారు. ఈ నేల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదిశేఖర భారతి శర్మ వేములవాడ విచ్చేయనున్నారని, రాజన్న ఆలయానికి వచ్చి స్వామివారి దర్శించుకుని, పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. స్వామి వారికి ఘనస్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.



# ముఖ్యమంత్రితో కలసి పనిచేసి జగిత్యాలను అభివృద్ధి చేస్తా

## - సిఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి సహకారంతో తాను నిరంతరం పనిచేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన 55 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 15 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యనికి అధిక ప్రాధాన్యం కల్పిస్తూ నిధులు కేటాయింపు జరుగుతుందన్నారు. రాష్ట్రం లోనే అత్యధిక ఇ జి ఎస్ సి,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా 14 పల్లె దవాఖానలలు జగిత్యాలకు మంజూరు చేయటం ప్రారంభం చేయటం జరిగింది. నాణ్యమైన వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందుతుందనీ ఎమ్మెల్యే అన్నారు. 5 కోట్ల నిధులతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టామని, టి ఆర్ నగర్‌లో 5కోట్లతో ఎ టి ఎస్



కేంద్రం నిర్మాణం పూర్తి చేసి, 40 కోట్లతో మిషనరీ ఏర్పాటు, తరగతులు జరుగుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానన్నారు. చల్గల్ వాలంతరి క్షేత్రం దగ్గర 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేయటం జరిగింది. 20 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ హాస్పిటల్ పూర్తి అయి త్వరలో ప్రారంభం కానుందని అన్నారు. 203 కోట్లతో జగిత్యాల కు నూతన ఆసుపత్రి మంజూరు చేయటం జరిగిందన్నారు. చెరువు బాగుంటేనే రైతులు, ప్రజలు బాగుంటారనీ, జగిత్యాల నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగింది. ఇంకా రానివారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పిస్తానన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాలలో నిర్మాణం చేపట్టడం జరిగింది. త్వరలోనే ఎంపికైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, బాలే శంకర్, తాజా మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి డ్రామా ఫెస్టివల్లో

# అల్ఫోర్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, కరీంనగర్**

విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియజేయాలని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ పద్ధతుల గురించి సమగ్రంగా తెలియజేయవలసిన అవసరం చాలా ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక భగత్ నగర్ లోని అల్ఫోర్స్ హై స్కూల్ లో జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు ప్రథమ స్థానం రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ లోని విషయాల పట్ల సమగ్ర అవగాహన కల్పించడానికై అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నామని, అమలుపరుస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతం అవుతున్నామని తెలుపుతూ విద్యార్థులకు సృజనాత్మకంగా విశ్లేషణాత్మకంగా విషయాలను తెలిపినట్లైతే పలు పోటీలలో విజయం సాధిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఈ క్రమంలో నిన్న కళాభారతి వేదికగా జిల్లా విద్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనరని వర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి రాష్ట్రస్థాయిలోనూ ఘనవిజయాన్ని నమోదు చేయాలని ఆకాంక్షించారు. విజేతలైన ఎల్.అక్షంత రెడ్డి, వై.అక్షర, కే.అనిబికా, వై.హర్షిత్, కె.యశ్వంత్, ఎనిమిదో తరగతి, తదితరులను ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సూర్య కథనానికి స్పందించిన అధికారులు

**సూర్య, వీణవంక**



సూర్య ఎఫెక్ట్

కనపర్తి గ్రామం నుండి వీణవంకకు వెళ్లే రహదారి మూలమలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్లతో ఉండడంతో వాహనదారులకు ఇబ్బంది ఎదురవుతు న్నాయని శుక్రవారం ప్రచురించిన సూర్య కథనానికి శనివారం అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. చెట్లను తొలిగించి వాహనదారులను ఆక్సిడెంట్ల బారిన పడకుండా చేయించినందుకు "సూర్య దిన పత్రిక"కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామానికి చెందిన కనకం రవి (43) ఫైనాన్స్ కంపెనీలో తీసుకున్న అప్పు ఈఎంఐలు చెల్లించలేక ఆర్థిక సమస్యలతో సతమతమయ్యాడు. కొన్ని నెలలు ఈఎంఐలు చెల్లించినప్పటికి, మిగిలినవి కట్టలేక మద్యానికి అలవాటుపడ్డాడు. మానసిక ఒత్తిడితో ఈనెల 2వ తేదిన గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా శుక్రవారం రాత్రి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య కనకం స్వరూప ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ శేఖర్ కేసు నమోదు చేశారు. ఈ ఘటన గ్రామంలో విషాదఛాయలు నింపింది.

# ఇంటికి చేరిన గల్ఫ్ మృతదేహం...

## - మృతదేహం వద్ద కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన యువకుడు దుబాయ్‌లో రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడి ఈ నెల 7న మృతి చెందగా మృతదేహం నాలుగు రోజులకు ఇంటికి చేరింది. గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్ యాదవ్ (26) పొట్టకూటి కోసం కుటుంబ పోషణకై దుబాయ్ వెళ్ళాడు. ఉదయం పనికి వెళ్తున్న గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురై ఈనెల 4న రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శనివారం దుబాయ్ నుండి మృతదేహం ఇంటికి చేరడంతో తల్లి చంద్రవ్వ తండ్రి దేవయ్యల రోదనలు మిన్నంటాయి.

# ఆదివరాహస్వామిని దర్శించుకున్న జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆదివారం స్వామి క్షేత్రాన్ని సందర్శించి స్వామివారిని మంచిర్యాల జిల్లా జైపూర్ ఏసీపీ ఆరె వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు రామానుజం శాలువా కప్పి ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట ఆకుల సత్యం, మట్ట రాజయ్యలు ఉన్నారు

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువతి మృతి

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నేషనల్ హైవేపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోవడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల మేరకు.. గంగాధర మండలం మధుర నగర్‌కు చెందిన ఇప్పలపల్లి రవళిక(23) హైదరాబాద్లో సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా పని చేస్తోంది. గంగాధరకు చెందిన దీకొండ వెంకట సాయితో కలిసి హైదరాబాదు నుండి ద్విచక్ర వాహనంపై వస్తుండగా శుక్ర వారం రాత్రి అలుగునూరు సమీపంలోని చేపల కాలనీ వద్ద అదుపుతప్పి ఆమె పడిపోయింది. ఈ ఘటనలో రవళి మృతి చెందగా.. వెంకటసాయి గాయాలతో బయట పడ్డాడు. ఎల్ఎండీ ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# యువకుడు ఆత్మహత్య

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లబూత్కూర్ గ్రామానికి చెందిన తుమ్మ అజయ్ కుమార్ (34) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అజయ్ కుమార్, వ్యక్తిగత సమస్యలతో బాధపడి తన ఇంటిలో ఉరి వేసుకుని మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అంతర్గాం మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఖతం

## - కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆ పార్టీ ముఖ్య నాయకుడు తిరుపతి నాయక్
## - మూడు రంగుల జెండా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా తన ఉనికిని కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఈ మేరకు శనివారం ఆ మండలంలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు బానోత్ తిరుపతి నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఇక్కడి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి జరుగుతున్న అభివృద్ధిని చూస్తే ఇది కదా అభి వృద్ధి అనేలా ఉంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న సమయంలో కేవలం మాయ మాటలతో కాలం గడిపారని, రామగుండం నియోజకవర్గాన్ని బొందల గడ్డగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరింతగా ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశంతో తాను కారు దిగి మూడు రంగుల కాంగ్రెస్ జెండాను పట్టుకోవడం జరిగిందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతర్గాం మండలంలో కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా రెపరెపలాడడం ఖాయమని, ఎవరు తమకు పోటీ వస్తారంటూ తిరుపతి నాయక్ సవాలు విసిరారు. అంతర్గాం మండలంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖతం కావడంతో కాంగ్రెస్ పార్టీకి ఆ మండలంలో ఇక ఎదురు లేదు అని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గంలో మరింతగా బలపడుతుంది అనేదానికి ఇది ఒక సంకేతంగా పలువురు వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం కనిపించింది. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పర్శవేణి శ్రీనివాస్, బయ్యపు మనోహర్ రెడ్డి, అంతర్గాం టిటిఎస్ మాజీ సర్పంచ్ నూక రాజు, గీట్ల శంకర్ రెడ్డి, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సభ్యత్వ కార్డు పంపిణి

**- ఏంపి రవి చెంద్ర చేతుల మీదుగా పంపిణి చేసిన కూర సురేష్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్, వారి సంఘ సభ్యులు శనివారం రోజు, పుట్టం పురుషోత్తం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆదేశాల మేరకు, ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా, శనివారం రోజు, హైదరాబాద్ తన కార్యాలయంలో మున్నూరు కాపు ఐడి "కార్డులు"పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని విధాల ఎదగాలని, కోరారు. మున్నూరు కాపురాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, మున్నూరు కాపులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్రంలో కాపుల కోసం ఎంత దూరమైనా వస్తానని, కాపుల అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజేషన్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్, చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్ పటేల్,కొట్టే వెంకటేష్ పటేల్ పాల్గొన్నారు.

## సంఘటితంగా ఉండి హక్కుల కోసం పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయి

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

సంఘటితంగా ఉండి హక్కుల కోసం పోరాడితేనే హక్కులు సాధ్యమవుతాయని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన దారం శ్రీనివాస్ రెడ్డి,సోషల్ వెల్ఫేర్ మినిస్టీరియల్ అసోసియేషన్ వంటి సంఘాలు సంఘటితంగా ముందుకు వస్తేనే హక్కుల సాధన సాధ్యమవుతుంది. టీఎన్జీవోలు ఎల్లప్పుడూ మీతో అండగా ఉంటాయి," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడ ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అరవింద్ సింగ్, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్, కోశాధికారి కే. జీవన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే. సంపత్ కుమార్, ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అసోసియేట్ కే. లత, అలాగే అసోసియేషన్ నాయకులు హెచ్. రాజీవ్ రాజు, దప్పు గోపాల్, ఎం. రహీముద్దీన్, కొప్పుల హనుమంతరావు, మన్నే సత్యనారాయణ, రాళ్లబండి వెంకటప్రసాద్, అస్లాం, హైమావతి, రవీందర్, శ్రావణ్, చైతన్య, ప్రీతం, లింగమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో ఆమోదించిన ధ్రువీకరణ నియామక పత్రాలను సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అందజేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూఏ అరవింద్ కుమార్ వార్షిక నివేదికను సమర్పించగా,కోశాధికారి కే.జీవన్ వ్యయ పట్టికను ప్రదర్శించారు.



## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ సామల కిరణ్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ కమాన్ పూర్ ఖండ ఆధ్వర్యంలో పద సంచలన్ నిర్వహించారు. కమాన్ పూర్ పురవీధుల గుండా సంఘ కార్యకర్తలు ఘన వేష లో, ఘోష్ నిర్వహించారు. సామల కిరణ్ జి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశ వ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాల్లో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాల్లో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని పేర్కొన్నారు.హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్ది లో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఖండ కార్యవహ్ బత్తుల సమ్మన్న, గుండేటి దిలీప్ జంగపల్లి రాజేష్, తణుకు సుధాకర్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, జంగపల్లి సారయ్య,మట్ట శంకర్, జంగపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి జిపి కార్మికుడు మృతి

**సూర్య గంభీరావుపేట**



ప్రమాదవశాత్తు నీట మునిగిన వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గంభీరావుపేట మండలం కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రంలోని దోసల గూడెం కాలనీకి చెందిన తుమ్మల రమేష్ (40) గ్రామపంచాయతీ కార్యాలయంలో గత 10 సంవత్సరాలుగా మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం వెంకటాద్రి చెరువులోని నల్లల బావి దగ్గరికి తెప్పపై బోరు మోటర్ కనెక్షన్ ఇవ్వడానికి వెళ్లాడు. బోరు మోటర్ కనెక్షన్ ఇస్తున్న సమయంలో నీట మునిగి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే ఒడ్డుకు చేర్చారు. వెంటనే 108కు సమాచారం ఇవ్వడంతో అప్పటికే రమేష్ మృతి చెందాడని నిర్ధారించారు. తన భర్త రమేష్ నీట మునిగి చనిపోయాడా? లేదా కరెంటు షాక్‌తో చనిపోయాడా? అని అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**- చందుర్తి ఎస్ఐ జె. రమేష్**

**సూర్య చందుర్తి**



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో మెదులుకోవాలని చందుర్తి ఎస్ఐ జె రమేష్ అన్నారు. చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ అవగాహన కార్యక్రమాన్ని శనివారం రోజున పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్త ఉండాలని వాహనదారులు సరియైన ధ్రువపత్రాలతో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను యువత సేవించి ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని గంజాయి సేవించిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలలో మహిళలకు సముచిత స్థానం

**- ఓటు చోరీ హస్తక్షర కార్యక్రమం**

**సూర్య రామడుగు**




కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్యప్రసన్న రెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల ప్రకారం దేశ వ్యాప్తంగా ఓటు చోరీ హస్తాక్షర సేకరణ కార్యక్రమం గ్రామ పట్టణాలలో చేపట్టాలని సూచించారు. మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని కోరుతూ రాబోవు స్థానిక ఎలక్షన్ లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచిత స్థానం కల్పించడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు..అనంతరం సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను వాడకూడదని పేపర్ గ్లాస్ బదులుగా గాజు గ్లాస్ లు కాని స్టీల్ గ్లాసులు వాడాలని చెప్పారు.కొన్ని గాజు గ్లాసులు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు వెన్నం రజిత,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు పద్మ, సుశీల, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు హసీనా ,స్వరూప కరీంనగర్ జిల్లా మహిళా మండల పట్టణ అధ్యక్షులు పుష్పలత,పద్మ,స్వప్న,రాజేశ్వరి,రాధ,రజిత,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## సగరుల సంక్షేమానికి కృషి చేయాలి

**సూర్య, వీణవంక**



సగరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్, సగర సంఘం నాయకులు శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ సందర్భంగా ఇటీవల హుజురాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ కుల సంఘం భవనానికి రూ. 5 లక్షల మంజూరు చేయించినందుకు శాలువా కప్పి, పూల మొక్కను అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపేట, వల్భాపూర్, జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సుఖేష్ సగర, బొడిపెల్లి కుమార్ సగర, గుంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఉద్యోగాల ఎగవేతకు సింగరేణి, ప్రభుత్వం కుట్ర

**- మెడికల్ బోర్డు వాయిదా ఎందుకో జవాబు చెప్పాలి**

**- బిఎంఎస్ జాతీయ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో కార్మికుల ఉద్యోగాల ఎగవేతకు సింగరేణి, ప్రభుత్వం కుట్ర చేస్తోందని బిఎంఎస్ జాతీయ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. సెంటినరీ కాలనీలో ఆర్జీ–3 ఏరియా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) నూతన కార్యాలయం ప్రారంభోత్సవ ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎంఎస్ జాతీయ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లో సగభాగం పర్మినెంట్ కార్మికులతో మాత్రమే బొగ్గు ఉత్పత్తి చేయాలని, కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని బిఎంఎస్ నిర్ణయం తీసుకుందని అందుకోసం దేశ పార్లమెంట్ వేదికగా కార్మిక పోరాట కార్యక్రమం తీసుకున్నామని తెలిపారు. అదే విధంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన 17డిసెంబర్2024 న న్యూఢిల్లీలో నిర్వహించబడిన బొగ్గు గనుల భద్రతపై స్టాండింగ్ కమిటీ 49వ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ప్రతినిధిగా పలు ముఖ్య సూచనలు చేసారని అన్నారు. సింగరేణిలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు బొందపెట్టాలని సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. బొగ్గు గనుల వేలం పాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని, సింగరేణి కీ తీవ్ర నష్టం కలిగించిన కార్మిక సంఘాలు సింగరేణి భవిష్యత్తును సంకటంలోకి నెట్టాయన్నారు. బొగ్గు గనుల వేలం పాటలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఎంఎస్ జాతీయ నాయకులు స్వాగతించడం జరిగిందన్నారు. గనుల్లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆదుకోవడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్గ్రేషియా మొత్తాన్ని రూ.15 లక్షల నుంచి 25 లక్షలను సాధించడానికి బిఎంఎస్ నిరంతర పోరాట ఫలితంగానే, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుంచి 25 లక్షలకు పెంచారన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియాలో మాదిరిగా వేతనాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, ఉపాధ్యక్షులు ఆరుకల ప్రసాద్, కార్యదర్శి రౌత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి మంత్రులు రాజీనామా చేయాలి

**- పిల్లి రవి యాదవ్**

**సూర్య, వీణవంక**



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోవడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని సిపిఎం పార్టీ వీణవంక మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోరె శక్తులు, ప్రజాస్వామికవాదులంతా కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పోరాటాలకు సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్**

**సూర్య గంగాధర**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలు వెంటనే విడుదల చేసి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యధావిధిగా కొనసాగేలా తక్షణమే తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ అన్నారు. గంగాధర మండల కేంద్రంలో ని వివేకానంద స్కూల్ ముందు అవైలబుల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలకు బిల్లులు రాకపోవడం వల్ల ఈ నెల స్కూల్ ప్రారంభమైనప్పటి నుండి పిల్లలను స్కూలుకు రాకుండా గేట్లు ముస్తు న్నారన్నారు. ఈ పరిస్థితి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకొని విద్యార్థులకు చదువు ఆటంకం కాకుండా తక్షణమే వెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల అవగాహన

**సూర్య కరీంనగర్ టౌన్**




స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రపంచ పోస్టల్ దినోత్సవం సందర్భంగా బోనగిరి మహేష్ పోస్ట్ ఆఫీస్ వలన ఉపయోగాలను వివరించారు. పోస్ట్ ఆఫీస్ పథకాలు ఎంతో కాలంగా అందుబాటులో ఉన్న మంచి పొదుపు సాధనాలు. దీర్ఘకాలంలో మంచి రాబడి సాధించాలనుకునే వారికి ఇవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి, కొత్తూరి ముకుందం,ఆచార్యులు పాల్గొన్నారు. ఇలాంటి వాటి పట్ల అవగాహన కలిగించినందుకు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాళ్ రావు, అప్పిడి వకలాదేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించాలి

**- జూనియర్ సివిల్ జడ్జ్ నారం అరుణ్ కుమార్**

**సూర్య, మెట్‌పల్లి**



ప్రతి విద్యార్థి చదువుపై మాత్రమే దృష్టి పెట్టి భవిష్యత్తు కోసం ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆరపేట లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించడానికి బాల్యం నుండే చదువుపై దృష్టి పెట్టి ఒక లక్ష్యం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఇప్పుడు మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశలు ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో చదువుని మధ్యలో ఆపివేయొద్దని సూచించారు. స్కూల్ లో కానీ, ఇంటి వద్ద కానీ ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడినా, ప్రవర్తించినా మౌనం వహించకుండా టీచర్స్ ద్వారా కానీ, పేరెంట్స్ ద్వారా కానీ పోలీసులును ఆశ్రాయించాలని సూచించారు. అనంతరం బాలికలకు అండగా ఉన్న పోక్సో, ఇతర చట్టాల పై సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జడ్జి అరుణ్ కుమార్ పాఠశాలలోని తరగతి గదుల్ని, వంట గదిని, స్టోర్ రూమ్ ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రిన్సిపాల్ డి. మాధురి, వైస్ ప్రిన్సిపాల్స్ మీనాక్షి, శ్యామల, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, గజేల్లి రాందాస్, పడిగేల శ్రీనివాస్, ఓగులపు శేఖర్, ఒజ్జెల శ్రీనివాస్, కాజీపేట స్రవంతి, మగ్గిడి నర్సయ్య, నిగా రాజేష్, రాజశేఖర్, నవీన్, పురుషోత్తం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పథకం మహిళలకు ఆత్మగౌరవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసే కార్యక్రమంలో ఆర్జీ–3 ఏరియా ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి శరణ్య యాదవ్ దంపతులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృఢ సంకల్పంతో పేదలకు గృహాల కల నిజమవుతోందన్నారు. వారి నాయకత్వంలో సకల సంక్షేమ పథకాల అమలు చేసే ఆచరణతో మహిళల సాధికారతకు మరింత బలమైన మద్దతు లభిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా లక్షలాది మహిళలు తమ స్వంత గృహాన్ని కలిగి, ఆత్మవిశ్వాసంతో జీవితం గడుపుతున్నారన్నారు. కుటుంబ ఆర్థిక భద్రత లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడిందని, ఇవే నిజమైన మహిళా సాధికారతకు నిదర్శనమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన సామాన్య ప్రజలు బలోపేతం అవుతున్నారన్నారు.

## ఈనెల 24 నుండి ఎస్ఏ - 1 పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**

2025–26 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 24వ తేది నుండి 31వ తేది వరకు ఎస్ఏ–1 (సమ్మేటివ్ అసెస్ మెంట్) పరీక్షలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంఈఓ బి. శ్రీనివాస్ అన్నారు. 24వ తేది శుక్రవారం తెలుగు, గణితం, 25 వ తేది శనివారం హిందీ భౌతిక శాస్త్రము, 27వ తేది సోమవారం తెలుగు, ఆంగ్లము, జీవశాస్త్రము, 28వ తేది మంగళవారం ఆంగ్లము, సాంఘిక శాస్త్రము, 29వ తేది బుధవారం గణితము, తెలుగు, 30వ తేది గురువారం ఈవిఎస్, సామాన్య శాస్త్రము, హింది, 31వ తేది శుక్రవారం తెలుగు, హిందీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షలు ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు 9.30 నుండి 12 గంటల వరకు, 6 నుండి 10వ తరగతి వరకు 9.15 నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, 7, 9వ తరగతి పిల్లలకు 1.15 నుండి 4 గంటల వరకు జరుగునని తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్ట్ లోని సి–గ్రూప్ కాంట్రాక్టర్ నాడెం సమ్మయ్య వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న చేతుల మీదుగా సేఫ్టీ పరికరాలను అందచేశారు. బూట్లు, హెల్మెట్, రేడియం జాకెట్స్ లను కార్మికులకు అందచేశారు. వీటిని డ్యూటీ లో తప్పకుండా ఉపయోగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మేడ సమ్మయ్య, కాంట్రాక్టు కార్మికులు ఓదేలు, కే.సది, రాజయ్య, ఎన్.సంపత్, పి.సదానందం, ఏ.కుమార్, ఎస్.రాజేందర్, ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో సింగరేణి సంస్థకు మంచి పేరు తేవాలి

**- ఆర్జీ-3 సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



చక్కని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరును నిలబెట్టాలని సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్ అన్నారు. రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఆర్జీ–3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలను సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల ప్రతి సంవత్సరం వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, బెల్లం శ్రీనివాస్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి. సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో సింగరేణి పెవిలియన్ ప్రారంభం

**- సింగరేణిలో లభించిన లక్షల ఏళ్ల నాటి స్టెగోడాన్ రకం ఏనుగు అవశేషాలతో ప్రత్యేక పెవిలియన్**

**- ప్రారంభించిన సీఎండీ నూనావత్ బలరామ్, బిర్లా సైన్స్ సెంటర్ చైర్ పర్సన్ నిర్మల బిర్లా**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని తవ్వకంలో సందర్భంగా లభ్యమైన 110 లక్షల సంవత్సరాల నాటి స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాల అవశేషాలు, డైనోసార్ కాలానికి చెందిన శిలాజ కలపను పొందుపరుస్తూ బిర్లా సైన్స్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సింగరేణి పెవిలియన్ ను శనివారం సింగరేణి సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్, జి.పి. బిర్లా పురావస్తు, ఖగోళ మరియు వైజ్ఞానిక సంస్థ ఛైర్‌పర్సన్ నిర్మల బిర్లా ప్రారంభించారు. నాలుగేళ్ల క్రితం రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని లో మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్న సందర్భంగా రెండు భారీ ఏనుగు దంతాలు, దవడ ఎముకలు శిలాజ రూపంలో లభ్యమయ్యాయని సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ పేర్కొన్నారు. ఇది గోదావరి పరివాహక ప్రాంతంలో 110 లక్షల సంవత్సరాల క్రితం సంచరించిన అనంతరం అంతరించిపోయిన స్టెగోడాన్ జాతికి చెందిన ఏనుగు అవశేషాలుగా శాస్త్రజ్ఞులు గుర్తించారని, చరిత్ర పూర్వ యుగానికి చెందిన ఈ అవశేషాలను ప్రజలు, విద్యార్థులు వీక్షించడానికి అనువుగా ప్రతిష్టాత్మకమైన బిర్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథమైన ఆలోచనను కలిగించేందుకు విశేషమైన కృషి చేస్తున్న బిర్లా సైన్స్ సెంటర్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం బిర్లా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన ఈ విజ్ఞాన కేంద్రాలు విద్యార్థుల మేథో శక్తిని పెంచడానికి దోహదపడుతున్నాయి. ప్రాచీన కాలం నాటి అవశేషాలతో నాటి చరిత్రను, ఖగోళ, భూగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు మొదలైన వాటితో సమాజంలో, విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, దృక్పథాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, ఈ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న ఇస్రో, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, అటామిక్ ఎనర్జీ కమిషన్ ఆఫ్ ఇండియా, వంటి సంస్థల సరసన తాము కూడా చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బి.ఎం. బిర్లా ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ కె.మృత్యుం జయ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కాలంనాటి ఒక గొప్ప చారిత్రక ఆనవాలును సింగరేణి సంస్థ భద్రపరిచి, తమకు అందించడం పై సంతోషం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో లభ్యమైన భారీ డైనోసర్ ఎముకలతో బిర్లా మ్యూజియంలో డైనోసార్ అస్థిపంజరాన్ని పునఃప్రతిష్ఠించామనీ, దాదాపు అదే కాలంలో సంచరించిన స్టెగోడాన్ ఏనుగు అవశేషాలు సింగరేణి ద్వారా లభించగా వీటిని డైనోసర్ పెవిలియన్ పక్కనే ఏర్పాటు చేశామని తెలియజేశారు.

**నాటి ఏనుగు దంతాలు ఎలా దొరికాయి అంటే....**

రామగుండం-1 ఏరియా పరిధిలో గోదావరి నదికి పక్కన నాలుగేళ్ల క్రితం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని క్వారీ తవ్వుతున్న సందర్భంగా పొడుగాటి కొమ్ముల మాదిరిగా ఉన్న నాలుగు శిలాజాలను గుర్తించారు. ఇవి పాతకాలం నాటి జంతు అవశేషాలుగా భావించి ఉద్యోగులు యాజమాన్యానికి తెలియజేశారు. యాజమాన్యం వారు వీటిని పరిశోధకులకు చూపించగా ఇవి సుమారు 110 లక్షల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో జీవించి, 6000 సంవత్సరాల క్రితం భూమి నుంచి అంతరించిపోయిన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలు అని గుర్తించారు. సాధారణంగా ఇప్పటి ఏనుగు దంతాలు రెండు లేదా మూడు అడుగుల పొడవు మాత్రమే ఉంటుండగా, నాటి ఏనుగు దంతాలు సుమారు 12 అడుగుల పొడవు వరకు ఉండేవని, ఏనుగు 13 అడుగుల ఎత్తు, 12.5 టన్నుల బరువు కలిగి ఉండేదని తెలిపారు. ఈ స్టెగోడాన్ జాతి ఏనుగుల అవశేషాలు గతంలో నర్మదా నది ఉపనది ప్రాంతంలోనూ, ప్రపంచంలో నాలుగైదు ప్రదేశాల్లో మాత్రమే లభించాయి. సింగరేణిలో లభ్యమైన స్టెగోడాన్ జాతి ఏనుగు దంతాలలో ఒక జత దంతాలను బిర్లా మ్యూజియం వారికి తాజాగా అందజేయగా, మరొక జత దంతాలను నెహ్రూ జూలాజికల్ పార్క్ వారికి గతంలోనే సింగరేణి యాజమాన్యం అందజేసింది.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో యువతి మృతి

**- నేత్రదానంతో ఇద్దరికి చూపు**

**సూర్య, యైటింక్లయిన్ కాలనీ**

8వ కాలనీ (ST-2), క్వార్టర్ నంబర్ 2041లో నివసిస్తున్న జోగు కొమరమ్మ (48) శుక్రవారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆమె మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతురాలి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన



కార్యదర్శి లింగమూర్తి కుటుంబానికి అవగాహన కల్పించగా, ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ సభ్యుడు తిరుపతి, సదాశయ సభ్యుడు కుమార్ సహకారంతో కుటుంబ సభ్యులు అంగీకారం తెలిపారు. మృతురాలి భర్త జోగు సారయ్య (OCP-1 ఉద్యోగి), కుమారులు వంశీకృష్ణ, అరుణ్‌కుమార్, కుమార్తె ప్రగతిశ్రీ నేత్రదానాని కి అంగీకరించగా, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో సదాశయ సలహాదారులు మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అనంతరాములు, మాజీ కార్పొరేటర్ మందల



కిషన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గడ్డం తిరుపతి, యోగేష్ ప్రకాష్ పాల్గొని నేత్రదాత కు ఘనంగా నివాళులు అర్పించా రు. విషాదంలో కూడా మానవత్వం చాటిన జోగు కుటుంబాన్ని సదాశ య ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ కమాను పూర్ అధ్యక్షు డు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె.ఎస్. వాసు, లగిశెట్టి చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, నల్లవెల్లి శంకర్, డా. విజయకుమార్, ఇంజనీర్ రాజు అభినందించారు.

# మహిళ సంఘాల కే ధాన్యం కొనుగోలు కేంద్రం ను అప్పగించాలి

**సూర్య, వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో మహిళ సంఘాల అధ్యక్షురాలు విజయ ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్యాక్స్ అప్పగించద్దని ప్యాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రానికి గన్ని సంచులు పంపిం చడం సరికాదని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లో ధాన్యం ను ప్యాక్స్ వారే కొనుగోలు చేశారు గత పంట నుండి మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి కి చెందాలని ఉద్దేశ్యం తో ప్యాక్స్ నుండి మహిళ సంఘాల ఐకేపీ అప్పగించారు దీంతో కొనుగోలు సంబం ధించిన ట్యాబ్, వస్తువులు వేలు ఖర్చు పెట్టి తెచ్చి ధాన్యం కొనుగోలు చేశాం.

# స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ సత్తా చాటాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నర్సయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ హెూదాలో బహుజన్ సమాజ్ పార్టీకి ఏనుగు గుర్తును కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపునిచ్చిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య పాల్గొన్నారు.

# భీమన్న ఆలయంలో భక్తులకు ఆర్జిత సేవలు

**- ఈవో ఎల్ రమాదేవీ**

**సూర్య, వేములవాడ**

శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల నేపథ్యంలో భక్తుల మొక్కు బడులు, ఆర్జిత సేవలు భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నట్లు ఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోడె మ్రొక్కుబడి, అభిషేకములు, అన్నపూజ, కుంకుమ పూజ, నిత్యం కల్యాణము, చండీ హెూమం, మొద లగు మ్రొక్కుబడులు నిర్వహించు కోవుటకు శనివారం నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయములో నిత్య కైంకర్యములు (ఏకాంత సేవలు) యథావిధిగా జరుపబడునని, భక్తులు గమనించి సహకరించాలని కోరారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి..

**సూర్య, బోయినపల్లి**

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బోయినపల్లి మండల పరిధిలోని తడగొండ లో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. సీఎంకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిజెఐ పై దాడికి నిరసనగా... గంభీరావుపేట బంద్ ప్రశాంతం

**- న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తి కి రక్షణ లేకపోతే ఎలా..?**

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం**

**సూర్య, గంభీరావుపేట**

సిజెఐ గవాయిపై దాడి కి నిరసనగా గంభీరావుపేట బంద్ కు జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పిలుపునివ్వడంతో శనివారం దుకాణదారులు వ్యాపారులు కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో దేనికైనా స్వాతంత్రం ఉందని భారత ప్రజాస్వామ్య ప్రతీకకు ప్రతిరూపమైన న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తి కి రక్షణ లేకుండా పోతే ఎలాగని మండిపడ్డారు 80 సంవత్సరాలుగా దళిత సమాజం ఎన్నో అవమానాలను ఓర్చుకుని ఎన్నో దాడులకు గురైన ప్రతి దాడులకు ఎన్నడూ దిగలేదన్నారు. దళిత ప్రధాన న్యాయమూర్తి పై అగ్రకుల లాయరు దాడి చేయడం హేయమైన చర్య అని, ఈ దాడి ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని, ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి చేసిన దుండగుని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ లు ఎగదండి స్వామి మల్యాల రాజ్వీర్ ఏడ బోయిన రాజు మండల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు బార ధనరాజ్ బండమీది దేవయ్య శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల రాజు టేకుమల్ల చక్రధర్ తోడేటి సుదర్శన్ నల్ల శ్రీధర్ దారా శివకుమార్ జేడి వంశీ కడారి సందీప్ కలట్ల శ్రీనివాస్ దాసరి చంద్రం ఎగదండి రామస్వామి ఇక్బాల్ బాయి బిస్క సతీష్ టేకుమల రాజనర్స్ ఎగదండి అర్జున్ బండ రాజు ఎగదండి రవి మేడిపల్లి సతీష్ కలట్లా రాములు తదితరులు పాల్గొన్నారు.

### రేపు కలెక్టర్ కార్యాలయం ఎదుట

# నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన

**సూర్య, ఇల్లంతకుంట**

రేపు( సోమవారం)న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలను ధరించి నిరసన ప్రదర్శన కార్యక్రమానికి ఏమ్మార్పిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని జిల్లా ఎమ్మార్పి ఏస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని దేశ వ్యవస్థ పై జరిగిన దాడిగా భావిస్తూ, దాడి కి యత్నం చేసిన రాకేష్ కిషోర్ పై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలగలరని కోరారు. ఈ సమావేశంలో ఎం ఏస్ పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు కాసుపాక శంకర్ మాదిగ, సావనపెల్లి ప్రభాకర్ మాదిగ, కాసుపాక రమేష్ మాదిగ, సావనపెల్లి రాములు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.